క్లుప్తంగా

కమనీయం.. పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

తుగ్గలి : మండల పరిధిలోని చెన్నంపల్లిలో సోమవారం పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవ వేడుకలు గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణలతో పార్వతీపరమేశ్వరుల కల్యాణం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం భక్తులు రథాన్ని లాగారు. పత్తికొండ మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఎంఆర్‌పీకే విత్తనాలు విక్రయించాలి



విత్తన దుకాణంలో సీడ్ విత్తన ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఏడీఏ మహమ్మద్‌ఖాద్రీ

ఎమ్మిగనూరురూరల్: రైతులకు మిరప, పత్తి విత్తనాలను ఎంఆర్‌పీకే విక్రయించాలని ఏడీఏ మహమ్మద్‌ఖాద్రీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక మూబారక్ సీడ్స్ దుకాణంలో ఏడీఏ, ఏవోలు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతుకు మిరప, ప్రత్తి విత్తన ప్యాకెట్లు 5 కంటే ఎక్కువ ఇవ్వరాదని, ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు కొనుగోలు చేసిన షాప్‌లో రైతులు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, పంట కాలం పూర్తి అయ్యే వరకు బిల్లును తమ దగ్గరే జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. ఏడీఏతో పాటు మండల వ్యవసాయాధికారి మహేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రభోత్సవం



వెంకన్న ప్రభోత్సవాన్ని లాగుతున్న భక్తులు

పత్తికొండ రూరల్ : శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభోత్సవాన్ని భక్తులు లాగారు. దేవాలయ నిర్వాహకులు అమరావతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉత్సవ మూర్తుల విగ్రహాలను ప్రభోత్సవంపై ఉంచారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ హాజరై ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. దేవాలయం నుంచి నాలుగు స్తంభాల మండపం వరకు సాగిన ప్రభోత్సవం కనుల పండువగా జరిగింది.

ఎస్టీ రిజర్వేషన్ సాధనే లక్ష్యం



వెంకటేష్‌ను అభినందిస్తున్న సుబాష్‌చంద్రబోస్

ఎమ్మిగనూరుటౌన్: వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధించడమే వీఆర్‌పీఎస్ లక్ష్యమని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుబాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కార్యాలయ ఆవరణలో వీఆర్‌పీఎస్ యూత్ తాలుకా అధ్యక్షుడిగా నదికైరవాడి వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయనను అభినందించిన చంద్రబోస్ మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్‌కై ఎన్నో పోరాటాలు చేశామని గుర్తించారు. పార్లమెంట్‌లో ఎస్‌టీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం లభించేలా పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్ బీమాతో పేదల కుటుంబాల్లో వెలుగులు



బాధితురాలికి నగదు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కృష్ణగిరి: కుటుంబ పెద్ద ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పరిహారం అందించంతో పేదల కుటుంబాల్లో వెలుగులు వస్తున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలుగు వెంకటేశ్వర్లు, లింగారెడ్డి తదితరులు అన్నారు. మండల పరిధిలోని పోతుగల్లు గ్రామానికి చెందిన బోయ ఆడివమ్మల కృష్ణ ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సాయం కింద రూ.10వేలను సోమవారం వారు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, నాయకులు బేతాపల్లె సుధాకర్, వడ్ల వెంకటేశ్వర్లు, సుంకన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు!

- ఏడు లక్షల మంది పార్టీ సైనికులతో 'జగగన్నే మా భవిష్యత్తు కార్యక్రమం'
- కోటి కుటుంబాలను సర్వే చేయగా జగనన్న పాలనకు అండగా నిలిచిన 79లక్షల కుటుంబాలు
- విలేకరుల సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే కరపత్రాన్ని చూపుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. కృష్ణగిరి మండలం తొగర్చేడు గ్రామంలో సోమవారం ఆమె కృష్ణగిరి, వెల్దుర్తి మండల నాయకులతో కలిసి విలేకరుతో మాట్లాడారు. ఈ నెల 7వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 15వేల సచివాలయాల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్తు' పేరుతో మేగా పీపుల్స్ సర్వే చేపట్టామన్నారు. ఈ సర్వేలో 7 లక్షల మంది పార్టీ సైనికులు పాల్గొంటున్నారని, ఇప్పటి వరకు కోటి కుటుంబాలను సర్వే చేయగా జగనన్న మద్దతుగా 79లక్షల కుటుంబాల నుంచి మిస్డ్ కాల్స్ రావడం జరిగిందన్నారు. ఈ నెల 29లోగా రాష్ట్రంలోని 1.65లక్షల కుటుంబాలను సందర్శించడమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమన్నారు. కుల, మత, వర్గ, వివక్ష లేకుండా ప్రతిపక్షాలు బలంగా ఉన్నాయని భావించే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడి ప్రజలకు ఈ ప్రభుత్వం ద్వారా జరిగిన మేలు తెలుపుతున్నామన్నారు. అలాగే పత్తికొండ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 58,232 కుటుంబాలను సందర్శించామన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్ర ప్రజలంతా జగనన్నకు అండగా నిలిచారన్నారు. ఈ సర్వే రిపోర్టులు చూసి ప్రతి పక్షమైన టీడీపీలో వణుకు మొదలైందన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. గతంలో ఏ ప్రభుత్వమైనా ఒక్కో కుటుంబానికి ఇన్ని సంక్షేమ పథకాలు వచ్చాయా అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి వారికి వర్తించిన పథకాల వివరాల బుక్‌లేట్‌ను అందిస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, వెల్దుర్తి జెడ్పీటీసీ సుంకన్న, మాజీ జెడ్పీటీసీ సమీర్‌కుమార్‌రెడ్డి, రెండు మండలాల పార్టీ కన్వీనర్లు ఆర్‌బీ వెంకటరాముడు, బొమ్మన రవిరెడ్డి, వైస్ ఎంపీపీ బోయ సుశీల, నాయకులు జగన్నథరెడ్డి, జయరామిరెడ్డి, బాలు, సుభాష్, రామచంద్రుడు, దస్తగిరి, హుసేన్‌సాహెబ్, శ్రీనాథ్‌రెడ్డి, సుంకన్న, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ ఫలాలు
- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



తొగర్చేడులో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేసి వృద్ధురాలితో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

కృష్ణగిరి: గతంలో ఏ ప్రభుత్వంలో జరగని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ రంగానికి కేటాయించిన ప్రతి రూపాయి నేరుగా సామాన్యుడి చెంతకే చేరుతున్నాయని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని తొగర్చేడు, యాగంటిపల్లె, టి. కొత్తూరు గ్రామాల్లో సోమవారం ఆమె గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హత ఉండి పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకరావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. అదేవిధంగా ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన సంక్షేమ పథకాల వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను లక్షాధికారులను చేయాలనే లక్ష్యంతోనే జగనన్న నేరుగా నగదును మహిళల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగనన్నకే దక్కిందని, అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందించడంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, జగనన్న విద్యా దీవేన, సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి మూడేళ్లలో రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పైగా లబ్ధి చేకూరిందన్నారు.

-సమస్యల పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయండి

గడప గడపలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్ల ఏర్పాటుకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. అలాగే అర్హులైన వారికి ఇళ్లు, పింఛన్లు తదితర సమస్యలను కూడా పరిష్కానికి కూడా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపీపీ బోయ సుశీల, మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకటరాముడు, సొసైటీ చైర్మన్ బ్రహ్మానందరెడ్డి, లాయర్ సరేంద్రనాథ్‌రెడ్డి, రామచంద్రుడు, దస్తగిరి, ప్రతాప్‌రెడ్డి, బాల మిన్నెల్ల, వెంకటేష్, జయరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ మోహన్‌కుమార్, తహసీల్దార్ పురుషోత్తం, ట్రాన్స్‌కో ఏఈ మద్దిలేటి, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, హౌసింగ్ ఏఈలు హరి, అబ్దుల్‌వహీద్, షేక్షావలి, ఏపీఎం దాసన్న, ఏపీఓ అబ్దుల్‌షుకూర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన



జగనన్నే మా భవిష్యత్ పీపుల్స్ సర్వేకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

- ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరుటౌన్: జగనన్నే మా భవిష్యత్ పీపుల్స్ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి మందికి పైగా కుటుంబాలు పాల్గొనగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 90శాతం పీపుల్స్ సర్వే పూర్తయిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీపుల్స్ సర్వే కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కులం,మతం చూడకుండా ప్రతి కుటుంబానికి సీఎం జగనన్న సంక్షేమ పథకాలు అందించారన్నారు. లబ్ధిపొందిన ప్రతి కుటుంబం పీపుల్స్ సర్వేలో పాల్గొన్న తనతోపాటు పార్టీ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ ప్రతినిధులకు జగనన్నకు సంపూర్ణ మద్దతు పలికారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన నవరత్నాల హామీని మించి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందాయన్నారు. దీంతో ప్రతి కుటుంబం నేడు సుఖసంతోషాలతో ఉందని తెలిపారు. సీఎం జగన్ పాలనను ప్రజలు వంద శాతం విశ్వసిస్తున్నారని, మళ్లీ సీఎంగా కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బీఆర్ బసిరెడ్డి, ఎంపీపీ కేశన్న, జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఉపాధ్యక్షుడు రియాజ్‌అహమ్మద్, పట్టణ కార్యదర్శి వీరేంద్ర, అధికార ప్రతినిధి సునీల్ కుమార్, నందవరం, గోనెగండ్ల మండలాల కన్వీనర్లు శివప్పగౌడ్, దొరబాబునాయుడు, గోనెగండ్ల మండల మాజీ కోఆప్షన్ మెంబర్ బందెనవాజ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, జేసీఎస్ కన్వీనర్లు షబ్బీర్‌అహమ్మద్, బంగిశ్రీరాం, చాంద్‌బాషా, మున్సిపల్ కౌన్సిలర్లు బజారి, శివప్రసాద్, వినయ్ ఇషాక్, రాష్ట్ర కమిటీ డైరెక్టర్ అతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

నీటి కుంటలో పడి విద్యార్థి మృతి



విద్యార్థి సురేష్ (ఫైల్)

ఆలూరు: దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో నీటి కుంటలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన కురుబ రామప్ప, రత్నమ్మ దంపతుల రెండో కుమారుడు సురేష్ (15) దేవనకొండ జెడ్పీ హైస్కూల్లో పదో తరగతి ఇటీవల పూర్తి చేశాడు. పరీక్షలు పూర్తి కావడం, సెలవులు ఇవ్వడంతో రెండు రోజుల నుంచి స్నేహితులతో కలసి గ్రామ సమీపంలోని నీటి కుంటలో ఈత నేర్చుకునేందుకు వెళ్లేవాడు. అందులో భాగంగా సోమవారం కూడా స్నేహితులతో కలిసి నీటి కుంటకు వెళ్లాడు. ఈత సరిగా రాకపోవడంతో కుంట అంచున ఈత నేర్చుకోవడానికి ప్రయత్నించే క్రమంలో కాలు జారి కుంటలోకి పడిపోయాడు. స్నేహితులు రక్షించేందుకు యత్నించినా ఫలితం దక్క లేదు. బయటకు తీసేలోపే ప్రాణాలొదిలాడు. విషయం తెలుసుకున్న మృతుడి తల్లిదండ్రులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. ఘటనపై దేవనకొండ పోలీసులు విచారణ చేస్తున్నారు.

శ్మశాన వాటికకు స్థలం కేటాయించండి

గోనెగండ్ల: మండల పరిధిలోని బి. అగ్రహారం గ్రామంలో శ్మశాన సమస్య తీవ్రమైంది. సోమవారం బోయ మారెమ్మ(75) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఆ వృద్ధురాలి దహనసంస్కారాలు చేసేందుకు స్థలం లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందిపడ్డారు. వివరాల్లోకి వెలితే కొన్నేళ్లుగా గ్రామ శివారులో బెల్లం చిన్న హనుమంతు అనే వ్యక్తి పట్టాపొలంలో గ్రామస్తులు స్మశానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే బెల్లం చిన్న హనుమంతు కొన్ని నెలల క్రితం గ్రామ పెద్దలతో శ్మశానంగా వాడుకున్న భూమి తమదని, మృత దేహాలను పూడ్చనీయమని తెలిపాడు. దీంతో గ్రామ పెద్దలు తహసీల్దార్‌ను ఆశ్రయించారు. స్పందించిన తహసీల్దార్ వేణుగోపాల్ గ్రామ శివారులోని హంద్రీ దగ్గర 40 సెంట్ల స్థలాన్ని చూపించారు. అయితే ఆ స్థలంలో సోమవారం మృతి చెందిన వృద్ధురాలిని పూడ్చేందుకు సాయంత్రం గుంతను తవ్వడానికి వెళ్లారు. అయితే గ్రామానికి చెందిన కొందరు శ్మశానానికి ఇచ్చిన స్థలం తమదని, అందులో పూడ్చనీయమని అడ్డుకున్నారు. దీంతో దహన సంస్కారాలు ఆగిపోయాయి. రాత్రి కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శ్మశానానికి స్థలం చూపించాలని శవంతో ఎమ్మిగనూరు రోడ్డుపై ధర్నా చేపట్టారు. విషయం తెలుసుసుకున్న పంచాయతీ అధికారులు, పోలీసులు బి. అగ్రహారం గ్రామానికి చేరుకొని సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.

గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకం



సర్పంచు, కార్యదర్శులను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు



కలెక్టర్, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే కాటసాని చేతుల మీదుగా అవార్డులు అందుకుంటున్న వెల్దుర్తి ఈఓఆర్డీ నరసింహులు



ఉత్తమ సర్పంచ్‌లను సన్మానిస్తున్న అధికారులు

మద్దికెర : గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లే కీలక పాత్ర పోషించాలని జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, ఎంపీపీ అనితా, ఎంపీడీఓ నరసింహమూర్తి, సర్పంచ్ సుహాసిని అన్నారు. సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక కమ్యూటీ హాలులో ఉత్తమ సర్పంచులకు సన్మానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధితో పాటు ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించి ఊళ్లను పరిశుభ్రంగా వుంచడంలో తమ వంతు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మద్దిలేటిస్వామి, సొసైటీ అధ్యక్షుడు శాంతన్న, పంచాయతీ సలహాదారు అంజనేయులు, ఎంపీటీసీ ఆంజనేయులు, మాజీఎంపీపీ మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, కార్యదర్శులు శ్రీహరి, రాధ, కరుణ కుమారి సర్పంచులు మల్లికార్జున, రాజగోపాల్‌రెడ్డి, పంచాయతీ సభ్యులు లక్ష్మినారాయణ, బాలచంద్ర, కిట్టి, జంబురాయుడు తదితరులు పాల్గొన్నారు.

తుగ్గలి : గ్రామ పంచాయతీలు అభివృద్ధిపథంలో పయనించేందుకు సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఎస్ఎం బాషా అన్నారు. చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో జిల్లా స్థాయిలో ఎల్లమ్మగుట్టతండ, ఆరోగ్య పంచాయతీ విభాగంలో ముక్కెల్ల, క్లీన్ అండ్ గ్రీన్‌విభాగంలో గిరిగెట్ల పంచాయతీలు మండల స్థాయి పురస్కారాలకు ఎంపికయ్యాయి. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవం లో గిరిగెట్ల సర్పంచ్ విజయ లక్ష్మి, ముక్కెల్ల సర్పంచ్ తలారి సుజాతను శాలువ, పూలమాలతో అధికారులు సన్మానించారు. ఎల్లమమ్మగుట్టతండ సర్పంచ్ ఎల్లీబాయి ఇటీవల అనారోగ్యం తో చనిపోవడంతో ఆమె తనయుడు గౌరవ సలహాదారుడు బాబునాయక్, పంచాయతీ కార్యదర్శి గోపాల్ కర్నూలు కలెక్టర్ డాక్టర్ సృజన చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వీరరాజు, హౌసింగ్ ఏఈ విజయకుమార్, ఎంఈవో రామవెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

వెల్దుర్తికి రెండు అవార్డులు

వెల్దుర్తి: మండలంలోని అన్ని పంచాయతీలలో ఇంటి పన్నులు వందశాతం సాధించడంపై జిల్లా ఉన్నతాధికారులు అవార్డులు అందించారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలులో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజన, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిల చేతులమీదుగా ఆయా అవార్డులను వెల్దుర్తి ఈఓఆర్డీ నరసింహులు అందుకున్నారు. కార్యక్రమంలో డీపీఓ నాగరాజు నాయుడు, కృష్ణగిరి జెడ్పీటీసీ సభ్యురాలు కేఈ సుభాషిణి, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన ఈఓఆర్డీ నరసింహులును సోమవారం మధ్యాహ్నం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసరావ్, సెక్రటరీలు అభినందించి, శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా అధికారుల ఆదేశాలు, ఎంపీడీఓ, ఈఓఆర్డీ నేతృత్వంలోని కమిటీ ఎంపిక మేరకు మండల స్థాయిలో మూడు పంచాయతీలు వివిధ సేవలలో అవార్డు పొందాయి. ఆయా పంచాయతీల సెక్రటరీలు నిర్మల, రహమత్‌బాష, దేవమ్మలకు కమిటీ ప్రతినిధులు అవార్డు సర్టిఫికెట్లు అందిజేసి శాలువాలతో సత్కరించారు.

కృష్ణగిరి: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీల పనితీరు బాగుండాలని ఎంపీడీఓ మోహన్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన పంచాయతీరాజ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లోని సచివాలయాల్లో ఈ దినోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామస్వామి, పీఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈలు అబ్దుల్‌వహీద్, హరి, సర్పంచ్ గిరిబాబు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నందవరం: జాతీయ పంచాయతీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పాలకులకు ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఈఓపీఆర్డీ ఈశ్వరయ్య సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అవార్డులకు ఎంపికైన గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. పీఆర్ ఏఈ జయన్న, సర్పంచ్‌లు తోట సావిత్రి, ముగతి విరుపాక్షిరెడ్డి, మద్దీశ్వరి, ఈశ్వరమ్మ, బైటిగేరి శివన్న, నాగేశ్వరరెడ్డి, ఉప సర్పంచ్ చాంద్‌బాషా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గోనెగండ్ల: ప్రజల సహకారంతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగేష్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం గోనెగండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పంచాయతీరాజ్ సిబ్బంది ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, తోటయ్య, సోమేష్, రామదాసు, వెంకట నరసమ్మ తదితరులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.

వెల్దుర్తి: పంచాయతీలో అభివృద్ధి లక్ష్యాలను సాధించి, ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తూ, ప్రజాసేవతో ఆదర్శంగా నిలవాలని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ ముత్యాల శైలజ అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పట్టణ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్పీటీసీ చిట్టెమ్మ, వార్డు మెంబర్లు షఫీ, గిరజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఆలూరు రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రంగమ్మ, ఎంపీడీఓ అల్లబకాష్ తదితరులు హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తొమ్మిది అంశాల్లో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లను, పంచాయతీ కార్యదర్శులను సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు.

హొళగుంద: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వివిధ అంశాల్లో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఎంపీపీ తంబాకు నూర్జహాన్‌బీ, జెడ్పీ వైస్ చైర్మన్ కురువ బుజ్జమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీఓ దాసానాయక్, ఈఓపీఆర్డీ చంద్రమౌళీశ్వరగౌడ్ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు

గోనెగండ్ల: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నిండాయని ఎంపీపీ టీ. నసురుద్దీన్ అన్నారు. సోమవారం మండలంలో జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించి, వారి అనుమతి మేరకు ఇళ్లకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లాబకాష్, నాయుడు, డాక్టర్ శివరాం, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు తొగర్చేడులో గడప గడపకు మన ప్రభుత్వం

కృష్ణగిరి: మండలంలోని తొగర్చేడు గ్రామంలో మంగళవారం రెండోవ రోజు ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మోహన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డి హాజరవుతారన్నారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

రాయి విసిరిన ఘటనపై విచారణ

తుగ్గలి: యశ్వంత్‌పూర్ నుంచి జబల్‌పూర్ వెళ్లే రైలుపై రాయి విసిరిన ఘటనకు సంబంధించి గుత్తి, డోన్ రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. ఆదివారం రాత్రి గుత్తి-పగిడిరాయి రైల్వే స్టేషన్ల మధ్యలో ఆకతాయి రైలుపై రాయి విసరడంతో రైలు బోగీ డోర్ వద్ద నిల్చున్న యూపీకి చెందిన ఓ ప్రయాణికుడికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితుడికి డోన్ రైల్వే స్టేషన్‌లో ప్రథమ చికిత్స చేసి పంపినట్లు పోలీసులు తెలిపారు. గుత్తి రైల్వే పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి తమకెవరూ పిర్యాదు చేయలేదని సోమవారం గుత్తి రైల్వే ఎస్ఐ నాగప్ప తెలిపారు. ఘటనపై డోన్, గుత్తి రైల్వే పోలీసులు ఆరా తీసినట్లు తెలిసింది.

పాలు తేనెలు పుస్తకావిష్కరణ

ఎమ్మిగనూరుటౌన్: ప్రముఖ రచయిత, ఉపాధ్యాయుడు గద్వాల సోమన్న రాసిన పాలు తేనెలు బాల గేయాలు పుస్తకాన్ని సోమవారం రాత్రి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి ఆవరణలో ప్రముఖులు, సాహితీ వేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రచయిత గద్వాల సోమన్నతో పాటు రిటైర్డ్ ఎస్ఈ సురేంద్రనాథ్, రిటైర్డ్ వైద్యులు బాలయ్య, మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్‌ఫ్రెడ్‌రాజు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాటిల్ ఈశ్వర్‌రెడ్డి, ఎ.నాగేశ్వరరావు, ప్రసన్నరాజు, మాదన్న,రిటైర్డ్ ఏఎస్ డబ్ల్యూఓ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

పత్తికొండ రూరల్ : వేసవి నేపథ్యంలో స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శ్రీరామ హాస్పిటల్ అధినేత నీలకంఠ తన పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మజ్జిగ పంపిణీ చేశారు.

వెల్దుర్తి: పుట్టపర్తి సత్యసాయి బాబ శివైక్యం చెందిన దినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక సత్య సాయిబాబ భజన మండలి ప్రతినిధులు ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. ముందుగా గ్రంథాలయంలో సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ర్పించిన అనంతరం, గ్రంథాలయాధికారి కవితాబాయ్‌తో కలిసి మండలి ప్రతినిధులు పాదచారులకు చల్లని మజ్జిగ అందించారు. కార్యక్రమంలో హరిసింహనాయుడు, సురేశ్ యాదవ్, ఒంగోలు సాయి, హుసేన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఎంఈఓకు గాయాలు

ఎమ్మిగనూరురూరల్: స్థానిక కర్నూల్ రోడ్డులో సోమవారం ప్రమాదవశాత్తు బైక్ నుంచి కిందపడి మండల విద్యాధికారి ఆంజనేయుల చేతికి గాయాలు అయ్యాయి. ఇంటి నుంచి కార్యాలయానికి వెళ్తుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో కుడిచేయి వేళ్లకు ఫ్యాక్చర్ అయ్యింది. చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఘనంగా బసవేశ్వరుడి రథోత్సవం

చిప్పగిరి: మండలంలోని గుమ్మనూరు గ్రామంలో బసవేశ్వర స్వామి రథోత్సవం సమవారం ఘనంగా జరిగింది. రథోత్సవం కార్యక్రమంలో మంత్రి గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

హొళగుంద: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగియని ఎస్ఐ వల్లెపు శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎల్లార్తి గ్రామంలో అర్జున్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌పీ క్రికెట్ టోర్నీని ఎస్ఐ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సునిత తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఆలూరు: అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా సూచించారు. మలేరియా దినోత్సవం సందర్భంగా దేవనకొండ మండలం తె ర్నెకల్ గ్రామంలో సోమవారం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమ తెరలు వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

హొళగుంద: మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో వీర బ్రహ్మం గారి ఆలయ నిర్మాణం, ఉత్సవాల నిర్వహణకు, నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం నల్లకాల్వ గ్రామంలోని శివకాశినాయన ఆలయం వద్ద యాత్రికుల అన్నదాన సత్రం నిర్మాణానికి సోమవారం ఎల్లార్తికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బోయ మల్లికార్జున రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10,116 నగదును విరాళమిచ్చారు.